# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, నవంబర్ 20, 2023 | పేజీలు :




# బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదు

**-కడియం శ్రీహరిపై ప్రజల్లో వ్యతిరేకత**
**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**

**ధర్మసాగర్, నవంబర్ 19, మనం న్యూస్ :** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని కడియం శ్రీహరి పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిర అన్నారు. శనివారం మండలం లోని బంజరపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగపురం ఇందిర పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, పరిపాలన చేసిందని ఆమె విమర్శించారు. పదేళ్లుగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి చేయని అభివృద్ధి మళ్లీ చేస్తామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని ఆమె అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి, కడియం శ్రీహరి కి ఓటమి భయం పట్టుకుందని, రాజకీయంగా ఎదుర్కోలేక మహిళల పట్ల అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె అన్నారు.

**కడియం దళిత బందును అడ్డుకున్నాడు**

జెడ్పిటిసి సభ్యుడు మారపాక రవి.
మాదిగల వ్యతిరేకి కడియం శ్రీహరి దళిత బందును అడ్డుకున్నాడని స్టేషన్ ఘనపూర్ జెడ్పిటిసి సభ్యుడు మారపాక రవి తీవ్రంగా ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు కడియం శ్రీహరిని వ్యతిరేకిస్తున్నారని, 30 ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక పదవులు అనుభవించాడని ఆయన అన్నారు. స్థానికేతరుడైన కడియం శ్రీహరి స్థానిక మాదిగలను రాజకీయంగా ఎదగకుండా అణచివేస్తున్నాడని ఆయన ఆరోపించారు. కడియం శ్రీహరిని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని, నవంబర్ 30 న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసేలా ప్రజల దగ్గరికి వెళ్ళి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు.

**పునీత అంతోని చర్చిలో ప్రార్థనలు ....**

కార్యకర్తల సమావేశానికి ముందుగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పునీత అంతోని చర్చిలో ఫాదర్ జోసెఫ్ నిర్వహించిన పూజలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గంగారపు అమృత రావు, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గుర్రం యాదగిరి, నాయకులు, ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, మలికిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, సింగపురం దయాకర్, మహేందర్, రమేష్, శ్రీరాములు, బొడ్డు వసంత కుమార్, రావుల భూపాల్ రెడ్డి, పాపిరెడ్డి, తిరుమల్ రెడ్డి, చోల్లేటి కృష్ణారెడ్డి, కోఆపరేటివ్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, జాలిగపు దుర్గయ్య, మండల మహిళా సంఘాలు, వివిధ గ్రామాల శాఖల అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అభివృద్ధి అంటే కాంగ్రెస్..
# కాంగ్రెస్ అంటే అభివృద్ధి, సంక్షేమం

**-ఎమ్మెల్యే నిర్లక్ష్యంతో హన్మకొండ వాసులకు అభివృద్ధి ఫలాలు అందని ద్రాక్షలా మారాయి.**
**-మధ్యలోనే ఆగిన స్మార్ట్ సిటీ పనులు, అందుబాటులోని రాని నూతన అండర్ డ్రైనేజ్ వ్యవస్థ**
**-బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వరంగల్ పశ్చిమ అభివృద్ధి శూన్యం..**





**హనుమకొండ, నవంబర్ 19, మనం న్యూస్ :** ప్రజాదీవన యాత్రలో భాగంగా ఆదివారం హనుమకొండ 9 వ డివిజన్ లో గొల్లపల్లి పెట్రోల్ పంప్ నుండి ప్రారంభమై మైసమ్మ గుడి, ప్రోగ్రెస్ స్కూల్, రెడ్డి కాలని, న్యూ రాయపూర, గణేష్ నగర్, ఐకే గార్డెన్ మీదుగా సాగి కాకతీయ కాలని ఫేసే-2 వద్ద ముగిసింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత నాలుగు సార్లు గెలిచినా స్థానిక ఎమ్మెల్యే గా దాస్యం వినయ్ భాస్కర్ గెలిచి అభివృద్ధికి ఆటంకంగా మారాడు, తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఒకసారి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో అభివృద్ధి సాధించలేక పోయానన్న వినయ్ భాస్కర్ రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటు, రాష్ట్రంలో కేసిఆర్ వరంగల్ పశ్చిమలో దాస్యం వినయ్ భాస్కర్ ఉద్యమాల పేరుతో, బంగారు -మిగతా 2లో

# అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్

**-ఆరు గ్యారెంటీలను ఇస్తుంది కాంగ్రెస్**
**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 19, మనం న్యూస్ :** ఘనపూర్ మండల పరిధిలోని కోమటి గూడెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ నాయకులు ఇప్పటివరకు ఏమి పట్టించుకోలేదని మాకు ఇండ్లు కట్టేయలేదని గ్రామ మహిళలు మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఇంకా కాలేదని 30 గుంటలు ఎకరం రెండెకరాలు ఉన్న రైతుల పరిస్థితి మరి అధ్వానంగా ఉంది అని గ్రామానికి రోడ్లు నిర్మించాలని, పక్క ఇల్లు కట్టేయాలని విద్యార్థుల కోసం గ్రంథాలయం, బస్సు సౌకర్యం కల్పించాలని, రైతుల సౌకర్యార్థం రైతుక వేదికను ఏర్పాటు చేయాలని కోరడం జరిగినదిలి అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసింది కానీ నేటి కేసీఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచిన ఒక రైతులుకు పూర్తిగా రుణమాఫీ చేసిన దాఖలు లేవు కొత్తగా రుణాలు లేవు, పేద విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో చెల్లించి వారి జీవితాలకు ఒక అర్థం చూపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది 108 అంబులెన్స్ సర్వీసులు ప్రారంభించింది కూడా ఆనాడు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే మీకు తప్ప కుండా సాగునీరు -మిగతా 2లో

### ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న
# ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డి



**పాలకుర్తి, నవంబర్ 19, మనం న్యూస్ :** హైదరాబాద్ ఉప్పల్ లోని బొమ్మక్ శంకరయ్య కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాబోయే ఎన్నికల దృశ్య పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని దిశా నిర్దేశం చేశారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేసాం



**వరంగల్ టౌన్, నవంబర్ 19, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ 15 వ డివిజన్ గొర్రెకుంట గ్రామానికి చెందిన యువ చైతన్య యూత్ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో సుమారు 300 మందికి పైగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేసామని, రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఅర్ఎస్ పార్టీకే పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు.పార్ట్ లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ మ్యాధరబోయిన చక్రపాణి, శ్రీనివాస్, యాదగిరి, మేకల శ్రీకాంత్, దొంగల సాంబరాజు , సంపత్, ముక్కెర రాజ్ కుమార్, మహేష్, అశోక్, అనిల్, గుండెబోయిన శివ, రాజు, రవి, వినోద్, అరుణ్, రమేష్, రాజ్ కుమార్, అఖిల్, రాజు, రాజేష్, గణేష్, రేవంత్, హరి, శివరాం, రాజేందర్, లక్ష్మీ, యదలక్ష్మి, రాజమ్మ, బుచ్చమ్మ, భాగ్య, కోమల, మల్లికాంబ, శారదా, రేణుక, రమ, రజిత, కౌసల్య, స్వరూప, లలిత, మంజు ల తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వస్తుంది కాంగ్రెస్

**మొదటి పేజీ తరువాయి....**

ఈ గ్రామానికి అందేలా చూస్తానని ఈ గ్రామానికి మెయిన్ రోడ్డు తప్పకుండా వేస్తానని అని అన్ని హామీలు నెరవేరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కావున కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాలు యువజన నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎన్నికలప్పుడు వచ్చే
# అవకాశవాది రేవూరి

**పరకాల నవంబర్ 19 మనం న్యూస్:** పరకాల పురపాలక సంఘం పరిధి 1,2.6.7.8.12,13.14, 15,22 వ వార్డు ల లో పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు వార్డులలో చల్లా ధర్మారెడ్డికి మంగళ హారతులతో బతుకమ్మలతో పూలతో చల్లుతూ ఘన స్వాగతం పలికారు. జనసముద్రంలో జనం కార్నర్ సమావేశంలో కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే దళిత గిరిజన వ్యతిరేకి పార్టీని,బీఆర్ఎస్ అంటేనే దళిత గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ అని అన్నారు.అందుకే గిరిజనులు తమను తామే పాలించుకోవాలని సదుద్దేశ్యంతో తండాలను పంచాయితీలుగా మార్చిన ఏకైక సీఎం కేసీఆర్ ,గిరిజనుల అంటే అంత ప్రేమ ఉంటే అరవై ఏండ్లలో నలబై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తాండలను పంచాయితీలుగా ఎందుకు చేయలేదో కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలాని అన్నారు.

# మోడీ, కేసీఆర్ ఇద్దరు తోడుదొంగలే





**బచ్చన్నపేట, నవంబర్ 19, మనం న్యూస్ :** కేంద్రంలో నరేంద్ర మోడీ, ఇక్కడ కేసీఆర్ ఇద్దరు తోడు దొంగలేలే నని కొమ్మూరి ప్రతాప రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న కొమ్మూరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద వ్యాంగస్త్రాలు వదిలారు. కేసీఆర్ పాలన కుటుంబ పాలన అయ్యిందని, సోనియా గాంధీ కాళ్ళు మొక్కితే తెలంగాణ ప్రాంతం అభివృధి చెందుతుందని కేసీఆర్ ను నమ్మి తెలంగణను ఇస్తే ఇదే ఆదనుగా కళ్ళ బొల్లి కబుర్లు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటుండన్నారు. ఆనాడు అన్ని వర్గాల ప్రజలు పార్టీ, కుల మత బేధాలు లేకుండా తెలంగాణ కోసం పోరాడి తెచ్చుకుంటే నేను ఒక్కడినే తెచ్చానని చెప్పుకుంటూ మభ్య పెడుతున్నాడని అన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాలా నిరతనే మన రాష్ట్ర సాధన అన్నారు.. సంక్షేమ పథకాలు అని పేరు పెట్టుకొనే కేసీఆర్ అనుచరులకు కమీషన్ల రూపంలో అందిస్తున్నాడని అన్నారు. మద్యం సీసాలపై ఆధారపడి పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని తాగుబోతు రాష్ట్రంగా తయారు చేసిండన్నారు. ఈ బందు ఆ బందు అని పతకాలు చెప్పి నిరుద్యోగులను మరింత నిరుద్యోగులుగా మార్చిండన్నారు. ముఖ్యమంత్రి అయిన కోత్తలో అబద్దాల వాగ్దానలు చేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండన్నారు. బిజీపి నరేంద్ర కేడి పాలనలో ధరలు పెరిగి సామాన్యుడు బతికేపరిస్థితులో లేడన్నారు. రాష్ట్ర ప్రజలు నేడు కేసీఆర్ పాలన గురించి అర్ధమైందని ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలు ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ ను మళ్ళి అధికారంలో చూడాలన్నారు. స్థానికుడినైనా నన్ను చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి ఇందిరమ్మ రాజ్యానికి ఆజ్యం పోయాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు.గిరి కొండల్ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, వంచ వెంకట్ రెడ్డి, నల్లగొని పుష్పబాలకిషన్ గౌడ్, మసూద్, అల్వాల రాధాఎల్లయ్య, మహాత్మ చారి, రాగీరు సత్యనారాయణ, దాచేపల్లె రాజయ్య, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే కాంగ్రెస్..
# కాంగ్రెస్ అంటే అభివృద్ధి, సంక్షేమం





**మొదటి పేజీ తరువాయి....**

తెలంగాణా నాటకాలతో, మాయమాటలు చెబుతూ, అప్పుల పాలు చేస్తూ పేద ప్రజల సంక్షేమానికి అడ్డంకులుగా ఉన్నారు, తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది.ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలింది. తెలంగాణాలో బడుగు బలహీన వర్గాలు యువకులకు అడియాశే అయింది. బాగుపడ్డది అంటే అది కేవలం కేసిఆర్ వారి కుటుంబం మాత్రమే. తెలంగాణా రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి తెలంగాణా రాష్ట్రాన్ని మొత్తం కేసిఆర్ కుటుంబం దోచుకుంది.టిఎస్పిఎస్సి వైఫల్యం వల్ల, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో విద్యార్థి యువజన వర్గాలు తీవ్ర నిరాశలో కూరుకుపోయారు. యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసింది. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ..కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.. తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీ లన్నింటిని మాహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తాం. కాబట్టి మనం కన్న కళలు, మన అభివృద్ధి సాధించుకోవాలన్నహస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు మహమ్మద్ జాఫర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, ఏఐసిసి వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, డివిజన్ అద్యక్షుడు మొహమ్మద్ జాఫర్, సీనియర్ నాయకులు పులి రాజు, మాజీ కార్పొరేటర్లు ఏ నాగరాజు, సిపిఐ జిల్లా నాయకులు రవీందర్, మొహమ్మద్ అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన కార్పొరేటర్, మాజీ వార్డ్ మెంబర్



**వరంగల్ టౌన్, నవంబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ 14 వ డివిజన్ కార్పొరేటర్ సులోచన సారయ్య, కాంగ్రెస్ మాజీ వార్డ్ నెంబర్ సాంబయ్య తిరిగి బిఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ కండువా కప్పి అహ్వానించారు.

## మంత్రి దయాకర్ రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మేడారపు సుధాకర్



**పాలకుర్తి, నవంబర్ 19, మనం న్యూస్ :** పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ సుధాకర్ రావు, టిఎస్ జిసిసి ధరావత్ మోహన్ గాంధీ నాయక్ లతో పాటు కేయూ జేఏసి వైస్ చైర్మన్ డాక్టర్ మేడారపు సుధాకర్ పాల్గొన్నారు.

## ఫాదర్ ఆశీస్సులు తీసుకున్న సింగపురం ఇందిర



**ధర్మసాగర్, నవంబర్ 19, మనం న్యూస్ :** ధర్మసాగర్ మండల కేంద్రంలోని చర్చిలో ఆదివారం ఆరాధనకు కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర హాజరై ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ఫాదర్ ఆశీస్సులు తీసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రైతు సమన్వయ కమిటి కోర్డినేటర్ బుచ్చయ్య

**లింగాల ఘనపూరం, నవంబర్ 19, మనం న్యూస్ :** మండలంలోని గుమ్మడవెల్లి గ్రామ రైతు సమన్వయ కమిటి కోర్డినే టర్ దండిగ బుచ్చయ్య బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా, అదేవిధంగా గ్రామానికి చెందిన నక్క జాన్, దండిగ రాజయ్య, బి జగన్, జి అజయ్, జి వినయ్, ఏ కార్తీక్, జి లోకేష్, జి ఉదయ్, గ్రామశాఖ అధ్యక్షులు దండిగ ఐలయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర పార్టీ కండువ కప్పి ఆహ్వానిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలు చాలా బాగున్నాయి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది అని అన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు





శ్రీనగర్ కాలనీ, మనం న్యూస్ : ప్రగతి నగర్‌లో కొలను హనుమంతరెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నగేష్ ముదిరాజ్, మేఘన,టిపిసిసి ప్రచార కమిటి జాయింట్ కన్వీనర్ మరికంటి భవాని రెడ్డి

# పల్లా గెలుపునకు భార్య ప్రచారం



**బచ్చన్నపేట, నవంబర్ 19, మనం న్యూస్ :** జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కొరకు తన భార్య నీలిమ ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలో వందలాది కార్యకర్తలతో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలిమ ప్రచారంలో బాగంగా మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన తరువాత 65 యేండ్ల కాంగ్రెస్ పాలనలో దీనంగా, హీనంగా మారిపోయినా తెలంగాణ ప్రాంతాన్ని ఒంటిచేత్తో కొట్లాడి ఢిల్లీ నాయకుల మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, రెండు పర్యాయలు ముఖ్యమంత్రి గా పాలించి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా నిలబెట్టిన కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి ని చేయాలని అన్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి పంపించాలని కోరారు. నీలిమ ప్రచారంలో ప్రజలు మంచి స్వాగతం పలకడంతో పల్లా గెలుపు ఖాయమని మరింత ఉత్సాహంతో ప్రచారంలో పాల్గొన్నారు. వారితో ప్రచారంలో రమణారెడ్డి, చెంద్రారెడ్డి, ఎంపిపి నాగజ్యోతి, పూర్ణ చందర్, రాధ, వడ్డేపల్లి మల్లారెడ్డి, మునిని రాజు, కోనేటి స్వామి, శివరాత్రి రాజనర్సు , కావ్యశ్రీ, షబ్బీర్, ఉపేందర్ రెడ్డి నరేందర్, అజీమ్, కొండి వెంకట్ రెడ్డి మరియు వార్డు మెంబర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### అవ్వ చేయ్యి గుర్తుకే ఓటు..

## ఇందిర అక్కను గెలిపించండి



**లింగాల ఘనపురం, నవంబర్ 19, మనం న్యూస్ :** అవ్వ కాంగ్రెస్ చేయ్యి గుర్తు ఓటువేసి సింగపురం ఇందిర ను గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి కోరారు. సిరిపురం గ్రామంలో అభ్యర్థి ఇందిర ప్రచారం శనివారం ఉండగా అదే గ్రామంలో ఓ కిరాణం షాప్ దగ్గర వృధాప్య మహిళలు కూర్చొని ఉండగా వారిని గమనించిన జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోరెడ్డి మల్లారెడ్డి వారి దగ్గరికి వేళ్ళి మధ్యలో కూర్చొని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ మాటపై నిలబడుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా కాదని వారికి చేప్పారు, బిఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు అని, ఇందిరక్కను గెలిపించాలని అన్నారు.

### కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న

## విహెచ్ హనుమంత రావు



**వరంగల్ టౌన్, నవంబర్ 19, మనం న్యూస్ :** వరంగల్ 39 వ డివిజన్ లక్ష్మినగర్‌లో కాంగ్రెస్ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు విహెచ్ హనుమంత రావు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన నర్సింగాపురం తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు




**పాలకుర్తి, నవంబర్ 19, మనం న్యూస్ :** మండలంలోని నర్సింగాపురం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బదావతు రాజు, కేతవతు తిరుపతి బిఆర్ఎస్ పార్టీలా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు సమక్షంలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కృషి చేయాలని అభివృద్ధి చేసిన దయన్నకు అండగా ఉండాలని ఆమె అన్నారు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నల్లా నాగిరెడ్డి, కడుదుల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్‌లో చేరిక



**ఆత్మకూరు, నవంబర్ 19, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన మాల సంఘం వారు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి సంపూర్ణ మద్దతు తెలుపుతూ బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలు ఎలాంటి దళారులు లేకుండా ప్రజల వద్దకు నేరుగా లబ్ధిదారులకు అందజేసామని, కేసీఆర్ పేదల పక్షపాతి అని అన్నారు. పార్టీ లో చేరిన వారిలో పైడి, న్యతకాని పైడి, గజ్జల భిక్షపతి, న్యాతికాని వనయ్య, సిరిమల్ల కుమారస్వామి, కాంబోజు స్వామి, వంగేటు శ్రీనివాస్, వంగేటి చంద్రమౌళి, రాజు, లక్షణ స్వామి, కట్ట స్వామి , బాలరాజు, ప్రభాకర్, విజేందర్, విద్యాసాగర్, పవన్, ప్రభాకర్, రాజేందర్, రవీందర్, మహిపాల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు



**బచ్చన్నపేట, నవంబర్ 19, మనం న్యూస్ :** బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఆ పార్టీ జనగామ అభ్యర్థి కొమ్మూరి గెలుపు కోసం విస్తృత ప్రచారాలు చేస్తూ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపుతున్నారు. ఆదివారం మండలంలోని కట్కూర్ గ్రామంలో కిసాన్ స్టేట్ కో ఆర్డినేటర్ మరియు మాజి సర్పంచి నిడిగొండ శ్రీనివాస్ తమ పార్టి కార్యకర్తలతో ఇంటింటికి ప్రచారం చేసినట్లు తెలిపారు. ప్రతి గడప తిరుగుతూ జనగామలో కొమ్మూరి ని గెలిపించి తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టికి కానుకగా ఇవ్వాలన్నారు. ప్రజలందరికి సురక్షితమైన పాలన కావాలంటే కాంగ్రెస్ గెలవాలన్నారు. ఈ మేనిఫెస్టోలో పార్టి ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఓటరును అక్కర్శించిందన్నారు. కాంగ్రెస్ పథకాలను చూసి కేసీఆర్ కు భుగులు పుట్టిందన్నారు. రాష్ట్రాన్ని తమ ఇష్టమొచ్చిన విధంగా దోచుకున్నారని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావడం ఖాయమని అన్నారు. తమతో పాటు చింతల బాలయ్య, ప్రచారంలో ఎనుగుల వోజాలు, పుట్ట నర్సింహులు, చవాన్, రమేష్, శ్రీను, శంకరయ్య, ఆంజనేయులు, సతీష్, చంద్ర అభి గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంతల వారి పెళ్లి వేడుకల్లో కొడారి రమేష్ యాదవ్



**మొగుళ్లపల్లి, నవంబర్ 19, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన పెంతల రాధమ్మ-సుధాకర్ రెడ్డి దంపతుల కుమార్తె మోక్షిత-రాజశేఖర్ రెడ్డి నూతన దంపతుల వివాహ వేడుకలు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ నూతన జంట కలకాలం నిండు నూరేళ్లు సుఖ శాంతులతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లి, సమాజంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని అకాంక్షించారు.

# ఆశీర్వదించండి అక్కున చేర్చుకోండి



**చెన్నారావుపేట నవంబర్ 19 మనం న్యూస్:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని జల్లి గ్రామం తో పాటు మరికొన్ని గ్రామాల్లో ప్రచారం మొదలుపెట్టిన పెద్ది.నన్ను ఆశీర్వదించండి హక్కున చేర్చుకోండి మళ్లీ నర్సంపేట నియోజకవర్గం నుండి గెలిపించినట్టయితే మీ రుణం తీర్చుకుంటా అంటూ. చెన్నారావుపేట మండల%శీ%లోని జల్లి గ్రామంలో రెండో విడతలో ప్రచారం మొదలుపెట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డికి మాజీ ఎంపీపీ జక్క అశోక్ ఆధ్వర్యంలో బతుకమ్మలు, టపాసులు డప్పు చెప్పులు,డీజే పాటలతో, గజమాల వేసి మరి జన నీరాజనం పలికారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది మాట్లాడుతూ జల్లి గ్రామం తో పాటు దాదాపు మిగతా గ్రామాల్లో 100% సిసి రోడ్లు పూర్తి చేశానని, రైతు వేదిక, పల్లె దావకాన ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు కెసిఆర్ ఆశీర్వాదంతో పూర్తి చేశానని, ఈ గ్రామంలో కొందరిని నమ్మి అందలం ఎక్కిస్తే వెన్నుపోటు పొడిచారన్నారు, ఈసారి ఆశీర్వదించి నన్ను అసెంబ్లీకి పంపిస్తే. మళ్లీ వచ్చి పల్లెల్లో మీ రుణాన్ని తీర్చుకుంటానని చేసింది కొంతే చేయాల్సింది ఇంకా మిగిలిందని అది నా వల్లే సాధ్యమైతుందని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాడు. గ్రామ గ్రామాన కాలినడకన తిరుగుతూ ఓటర్లను ఓటడిగే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, ఎన్నికల ఇంచార్జ్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, వీరారెడ్డి ,బాల్న వెంకన్న, కంది కృష్ణారెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షుడు కుండే మల్లయ్య,రైతు కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పి కోఆప్షన్ ఎండి రఫీ, నరేందర్, తూటి శీను, కంది కృష్ణ చైతన్య, మాజీ జెడ్పిటిసి రామిరెడ్డి, రాస మల్ల సతీష్, మార్కెట్ డైరెక్టర్ మాధాసి కుమారస్వామి సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

100 శాతం సిసి రోడ్లు పూర్తి చేశానని, రైతు వేదిక, పల్లె దావకాన ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు కెసిఆర్ ఆశీర్వాదంతో పూర్తి చేశానని, ఈ గ్రామంలో కొందరిని నమ్మి అందలం ఎక్కిస్తే వెన్నుపోటు పొడిచారన్నారు, ఈసారి ఆశీర్వదించి నన్ను అసెంబ్లీకి పంపిస్తే మళ్లీ వచ్చి పల్లెల్లో మీ రుణాన్ని తీర్చుకుంటానని చేసింది కొంతే చేయాల్సింది ఇంకా మిగిలిందని అది నా వల్లే సాధ్యమైతుందని ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాడు. గ్రామ గ్రామాన కాలినడకన తిరుగుతూ ఓటర్లను ఓటడిగే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, ఎన్నికల ఇంచార్జ్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, వీరారెడ్డి, బాల్న వెంకన్న, కంది కృష్ణారెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షుడు కుండే మల్లయ్య, రైతు కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పి కోఆప్షన్ ఎండి రఫీ, నరేందర్, తూటి శీను, కంది కృష్ణ చైతన్య, మాజీ జెడ్పిటిసి రామిరెడ్డి, రాస మల్ల సతీష్, మార్కెట్ డైరెక్టర్ మాధాసి కుమారస్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

### నాయిని రాజేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు పలికిన

# వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్



**హనుమకొండ, నవంబర్ 19, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు అరికెల సుమన్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి తమ మద్దతును ప్రకటించారు. ప్రైవేటే హాస్పిటల్స్, క్లీనిక్స్ లో పనిచేస్తున్న అన్ని డిపార్ట్‌మెంట్స్ కు సంభందించిన అందరు ఉద్యోగులు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బిజేపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కూడా ఎలాంటి జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, రెండు ప్రభుత్వాలు కూడా వీరని నిర్లక్ష్యం చేశాయని వీరి సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వరంగల్ డిస్ట్రిక్ట్ రెడియోగ్రఫర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అద్యక్షుడు అరికెల సుమన్, గౌరవ అద్యక్షుడు జి. రాజు ఉపాధ్యక్షుడు ఎం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట్, సలహాదారు పి కీర్తి తేజా రెడ్డి, కోశాధికారి జి శ్రవణ్, జాయింట్ సెక్రటరీ టి జయరాజు, మీడియా ఇంచార్జి ఎస్ శోబన్ బాబు, ప్రోగ్రాం కన్వినర్ పి శ్రికత్, సభ్యులు సిహెచ్ అశోక్, ఇ రాజు, ఎండి మంజూర్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ కాంగ్రెసును నమ్మొద్దు



**మల్హర్, నవంబర్ 19, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మల్హర్ మండల కాంగ్రెస్ నాయకులు రైతుల నష్టపరిహారాన్ని, ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను, ఉపాధి హామీ సొమ్మును, దోపిడి చేసి పందికొక్కుల తిన్నారని అటువంటి కాంగ్రెస్ ను నమ్మొద్దని బిఆర్ఎస్ తోనే సుపరిపాలన అందుతుందని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎస్సీ సెల్ అధ్యక్షుడు బూర్గసదానందం ఓటర్లను కోరారు. మండలంలోని తాడిచెర్లలో బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును గెలిపించాలని ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ 10 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అసాధ్యమైన మేనిఫెస్టోను అధికార దాహంతో తయారు చేసుకుని ప్రజలను మోసం చేసే విధంగా ఓట్ల కోసం వస్తున్నారని ఓటర్లకు తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ గెలిస్తే రైతులను, ప్రజలను, ప్రభుత్వ సొమ్మును దోచుకొని అన్యాయం చేస్తారని అది గమనించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాండ్ర మల్లేష్, అన్నమనేని మధుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా

## బుగులు వెంకటేశ్వర స్వామి మాస కళ్యాణం



**చిల్పూర్, నవంబర్ 19, మనం న్యూస్:** చిల్పూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి మాస కళ్యాణం, హెూమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామి వారి మాస కళ్యాణం తో పాటు హెూమం అత్యంత వైభవంగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. హెూమం, కళ్యాణ కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు మండలంలోని చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన జనగాం యాదగిరి, లక్ష్మీ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మీ ప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభకు లక్ష మందిని తరలిస్తాం

**-ఏర్పాట్లు అన్ని పూర్తి చేశాను**
**-కాంగ్రెస్ అభ్యర్థి చేసిన ప్రకటన అవాస్తవం**
**-నాకు ముగ్గురు కూతుర్లు... ఆరుగురు అక్క చెల్లెలు....**
**-ఆడవారిపై ఎటువంటి అసభ్యకర పదాలు వాడను**
**-ఓడిపోతామనే భయంతో ఇందిరా ఇలా మాట్లాడుతుంది**
**-స్టేషన్ఘన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి**



**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 19, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు హాజరవుతున్నాడని నియోజకవర్గంలో దాదాపు లక్ష మందిని హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేశామని ఇప్పటికీ అన్ని పనులు పూర్తి చేశామని ఇటీవల నాపైన కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరా చేసిన ప్రకటన అవాస్తవమని నాకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు ఆరుగురు అక్కచెల్లెళ్ళు ఉన్నారు నేను నిత్యం వారితో ఉంటాను ఇలాంటి అసభ్యకర పదాలను నేను వాడనని 30 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఎప్పటికీ ఎవరిని మనసు నొప్పించలేదని ఇది గమనించాలని కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరకు హితవు పలికారు పాపం ఓడిపోతాననే భయంతో లేని పోనీ అవాస్తవమైన ప్రకటనలు చేస్తున్నారని నిజంగా ఆమె దగ్గర ఆధారాలు ఉంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇవ్వాలని అయితే నాకు తెలిసిన కొంత వాస్తవము ఎన్నికల రిటర్నింగ్ అధికారి దగ్గరికి వెళితే ఇలాంటి ఆధారాలు ఇవ్వండి అని చెప్పడంతో వేణుతిరిగిందని అదేవిధంగా జిల్లా కలెక్టర్ దగ్గర కూడా వెళితే నేనేమీ చేయలేను ఆధారాలు ఉంటే తీసుకురాండని చెప్పడం వాస్తవము కాదా అని ఆయన ప్రశ్నించారు. చీటికిమాటికి దళితుడు కాదని ఈ నియోజకవర్గ కాదని ఓటర్ లిస్టులో పేరు లేదని చెప్పడంలో హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు ఎందుకంటే 30 సంవత్సరాల రాజకీయ చరిత్ర నాకు ఉందని ఇక్కడే పని చేశానని కచ్చితంగా నేను దళితుడనేనని దళితుడను కానంటే ఇలా నిరూపిస్తారని ఎదురు ప్రశ్న వేశారు. ఇదే విషయం పదేపదే పలు సభలలో చెబుతున్నది నాపైన అనేక విమర్శలు చేస్తున్నదని నేను ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళుతున్నట్లు నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని త్వరలోనే వెలుతానని ఆయన తెలిపారు. నామినేషన్ వేసిన వారిని విత్ డ్రా చేసుకోమని బెదిరిస్తున్నట్టు చెప్పిన దాంట్లో నిజం లేదని ఎవరిపైన కేసులు పెట్టమని ఏ పోలీసు అధికారులకు చెప్పలేదని ఇవన్నీ గెలవలేక చేస్తున్న అబద్ధాల ప్రకటన అంటూ ఆయన విమర్శించారు. ప్రజలు కడియం శ్రీహరి పైన ఉన్నారని కొన్ని గ్రామాలలో ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారని గ్రామాలకు వెళ్లిన ఇంద్రను తరిమి కొడుతున్నారని ఇది ప్రజలు గమనిస్తున్నారని 30వ తేదీన ఎవరు గెలుస్తారు ఎవరు ఓటు వేస్తారో మీరే చూస్తారని ఆయన అన్నారు. పాపం ఇందిరా వెనకాల ఉన్నటువంటి కొంతమంది నాయకులు ఆమెను ఆడిస్తున్న నాటకాలని ఇప్పటివరకు ఆమె నియోజకవర్గంలో ఏమి చేసిందో ప్రజలకు తెలుసునని ఎన్ని గ్రామాలలో తిరిగింది ప్రజలకు తెలుసునని వారన్నారు ఓటుకు నోటు అనే పదము వాడానని వాళ్ళ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జైలుకు వెళ్ళింది వాస్తవము కాదా ఈమె కూడా నిరుపేదల భూములను కొనుగోలు చేస్తే ఆమెకు నోటీసులు వస్తే ఆమె పైన కేసులు కూడా ఉన్నది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు ప్రజల ఆశీర్వాదం కావాలని ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే మరోసారి అసెంబ్లీకి వెళ్లి ఈ ప్రజల ఆకాంక్షలను తీరుస్తానని వారు కోరారు.

విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ సంపత్ రెడ్డి స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే భువనగిరి ఆరోగ్యం . బెల్దే వెంకన్న రవీందర్ నరేందర్ రెడ్డి చేపూరి వినోదు మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు.సారంగపాణి. స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్. ఆకుల కుమార్ జగన్ గట్టు రమేష్. ఎంపీపీ రేఖ. ఎండి యాకోబ్ పాషా మాజీ సర్పంచ్ ప్రభాకర్ పల్లె రవి. కడియం యువసేన అధ్యక్షులు నాగరాజు. జీడి ప్రసాద్ లతోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు

# చిన్నపెండ్యాలలో బిఆర్ఎస్ ఇంటింటికి ప్రచారం

**-సీఎం సభకు బొట్టు పెట్టి ఆహ్వానించిన మహిళలు**



**చిల్పూర్, నవంబర్ 19, మనం న్యూస్ :** మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో బిఆర్ఎస్ బూతు కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో నేడు జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని, ఈ సందర్భంగా బూత్ కమిటీ ఇన్చార్జులు, మహిళా కార్యకర్తలు ఓటర్లను కోరారు. అనంతరం బూత్ కమిటీ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, తాళ్ల పెల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటి ప్రచార నిర్వహించామని వారు అన్నారు. నేడు నియోజకవర్గ కేంద్రంలోని చాగల్ గ్రామ శివారులో నిర్వహించ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా సభను విజయవంతం చేసే దిశగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు అన్నారు. ముఖ్యమంత్రి సభను దిగ్విజయం చేసేందుకు బూత్ కమిటీల సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే విధంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈర్ల రూపేష్, తాళ్లపల్లి స్వామి, తాళ్లపల్లి గంగరాజు, వార్డు సభ్యులు వేమునూరు శ్రీనివాస్, కొత్తపల్లి నాగరాజు, రామడుగు సమ్మయ్య, తాళ్లపల్లి రామ్ నారాయణ, గుంటి మల్లయ్య, పుప్పాల రవికుమార్, నోముల ప్రసాద్ రెడ్డి, శాఖ వెంకటేశ్వర్లు, షాగా శ్రీనివాస్, మాచర్ల రంజిత్, తాళ్లపల్లి రాజు, బత్తుల రాణి, తాళ్లపల్లి రమ్య, వేమునూరు మాధురి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సరస్వాత సమితి ఆధ్వర్యంలో కందిశంకరయ్యకు సత్కారం

**కాటారం, నవంబర్ 19, మనం న్యూస్ :** జయశంకర్ సారస్వత సమితి ఆధ్వర్యంలో ఆదివారం "పద్యవశంకర" బిరుదాంచితులు, "సమస్యపృచ్ఛక చక్రవర్తితెలుగుభాషా సాహితీవేత్త.. కందిశంకరయ్య సతీసమేతంగా వారి చిన్ననాటి మిత్ర బృందంతో కలిసి కాళేశ్వరం క్షేత్రం దర్శనానికి వెళ్లి తిరుగుప్రయాణంలో కాటారం గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్య స్వగృహమునకు విచ్చేయడంతో వారికి సాదరస్వాగతం పలికి, ఆత్మీయసత్కారం అందించారు. ఈ సత్కార కార్యక్రమంలో గడ్డం లక్ష్మయ్య, పుల్లూరినాగేశ్వర్ భాగస్వామ్యమయ్యారు. శంకరయ్యసార్ కు, సత్కార కార్యక్రమంలో పాల్గొన్న సాహితీమిత్రులందరికి ధన్యవాదములు తెలిపారు..



## దయాకర్ రావు గెలుపుకు దివ్యంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ప్రచారం



**పాలకుర్తి, నవంబర్ 19, మనం న్యూస్ :** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపుకు ఆదివారం దయన్న దివ్యాంగుల సేవా సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కొండాపురం దర్దెపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించి దయన్నను గెలిపించాలని పలువురిని కోరారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ఎర్రబెల్లి దయాకర్ రావు అనేక కార్యక్రమాలను చేపట్టారని ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి దయాకర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దిండిగల వెంకన్న, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, గుమ్మడిరాజు మధు, షోషల్ మీడియా ఇంఛార్జి జీలుకర శ్రీనివాస్, శివరాత్రి వెంకటేష్, స్వర్ణ, సంధ్యారాణి, గాదరి శోభ, కుమారస్వామి, బిరెల్లి నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రావును గెలిపించాలని కోరుతూ ఉషా దయాకర్ రావు ప్రచారం



**పాలకుర్తి, నవంబర్ 19, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎర్రబెల్లి దయాకర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం తొర్రూరు పట్టణంలోని పలు వార్డులలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు ప్రచారం నిర్వహించారు.

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు

**-కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరా గెలుపు కోసం విస్తృత ప్రచారం**



**రఘు నాథపల్లి, నవంబర్ 19, మనం న్యూస్ :** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు పథకాలను అమలు చేస్తామని కోడూరు గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో గ్రామ అధ్యక్షుడు చాగంటి అంజయ్య, మాజీ సర్పంచ్ దుబ్బాక చంద్రయ్య, యూత్ అధ్యక్షులు బండ అనిల్, నాయకులు చంద్రయ్య, గొర్రె యాదయ్య,పూజారి మల్లేష్, బండ కృష్ణ, చాగంటి కుమార్, గుడిశాల నరసయ్య, చాగంటి పరుశురాములు, సట్ల యాకమ్మ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నపెండ్యాలలో బిఆర్ఎస్ ఇంటింటికి ప్రచారం

## -సీఎం సభకు బొట్టు పెట్టి ఆహ్వానించిన మహిళలు



**చిల్పూర్, నవంబర్ 19, మనం న్యూస్ :** మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో బిఆర్ఎస్ బూతు కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో నేడు జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు గ్రామం నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని, ఈ సందర్భంగా బూత్ కమిటీ ఇన్చార్జులు, మహిళా కార్యకర్తలు ఓటర్లను కోరారు. అనంతరం బూత్ కమిటీ కన్వీనర్ మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు, తాళ్ల పెల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు గ్రామంలో ఇంటింటి ప్రచార నిర్వహించామని వారు అన్నారు. నేడు నియోజకవర్గ కేంద్రంలోని చాగల్ గ్రామ శివారులో నిర్వహించ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా సభను విజయవంతం చేసే దిశగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు అన్నారు. ముఖ్యమంత్రి సభను దిగ్విజయం చేసేందుకు బూత్ కమిటీల సభ్యులు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే విధంగా ప్రచారం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈర్ల రూపేష్, తాళ్లపల్లి స్వామి, తాళ్లపల్లి గంగరాజు, వార్డు సభ్యులు వేమునూరు శ్రీనివాస్, కొత్తపల్లి నాగరాజు, రామడుగు సమ్మయ్య, తాళ్లపల్లి రామ్ నారాయణ, గుంటి మల్లయ్య, పుప్పాల రవికుమార్, నోముల ప్రసాద్ రెడ్డి, శాఖ వెంకటేశ్వర్లు, షాగా శ్రీనివాస్, మాచర్ల రంజిత్, తాళ్లపల్లి రాజు, బత్తుల రాణి, తాళ్లపల్లి రమ్య, వేమునూరు మాధురి తదితరులు పాల్గొన్నారు.

# కడియం దేవాదాయ సృష్టికర్త కాదు ఎన్కౌంటర్ ల సృష్టికర్త

## -కడియం పై గుండె విజయ రామారావు ఘాటు విమర్శ



**రఘునాథపల్లి, నవంబర్ 19, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలములోని కూర్చోపల్లి గ్రామంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గుండె విజయ రామారావు ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భం గా గుండె విజయరామారావు మాట్లాడుతూ.. కడియం శ్రీహరి దేవాదుల సృష్టికర్త అని చెప్పుకునే తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎన్కౌంటర్ ల సృష్టికర్తగా మారిండని ఆయన అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులను అణిచివేయడంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాను కీలక పాత్ర పోషించాడని ఆయన అన్నారు. వందలాదిమంది ఉద్యమ కారులు బలైనప్పుడు ఏనాడు కడియం శ్రీహరి తెలంగాణ కోసం పల్లెత్తు మాట మాట్లాడలేని శ్రీహరి నేడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నియోజకవర్గానికి ఎలా వస్తాడు అని అసహనం వ్యక్తం చేశారు.మలిదశ తెలంగాణ ఉద్యమం ఏర్పడినప్పటి నుండి కెసిఆర్ వెన్నంటి ఉన్న నన్ను ప్రజలు ఆదరించి బిజెపి కమలము గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ప్రజలను కోరాడు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్ పెరుమల్ల వెంకటేశ్వర్లు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కావటీ ముత్యాలు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షులు వల్లాల వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు ఉపేందర్, మర్కాల వెంకటరెడ్డి, కల్పవూరి ప్రభాకర్, అశోక్, ఎస్టీ సెల్ నాయకులు బానోత్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్సిపేటలో కారు జోరు.. కాంగ్రెస్ బేజారు





**మొగుళ్ళపల్లి, నవంబర్ 19, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామంలో చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ నేతృత్వంలో ఆదివారం టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శ్రేణులో పాల్గొని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి మంగళ హారతులతో, బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. మండలంలోని రంగాపురం, ఇస్సిపేట, చింతలపల్లి, పాతఇస్సిపేట గ్రామాలలో ప్రజాసంకల్పయాత్రలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యే గండ్రను ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ అభివృద్ధి చేసిన తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే సబ్బండ కులాల వారీగా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు అనంతరం ఇస్సిపేటలో జరిగిన ప్రజా సంకల్ప యాత్రలో సర్పంచ్ కొడారి సునీత రమేష్ యాదవ్ నేతృత్వంలో ప్రజలందరూ గండ్ర వెంకటరమణ రెడ్డికి మద్దతు పలకడం విశేషం ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, ఎంపీపీ యారా సుజాత సంజీవరెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి, మొగులపల్లి సర్పంచ్ మోటే ధర్మన్న, పాత ఇస్సిపేట సర్పంచ్ బచ్చు సరళ శ్రీనివాస్, చింతలపల్లి సర్పంచ్ లడే సమ్మక్క మహిపాల్, బిఆర్ఎస్ యూత్ నాయకులు జన్నే కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దించాలి

## -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెలపల్లి శ్రీనివాసరావు



**రఘునాథపల్లి, నవంబర్ 19, మనం న్యూస్ :** బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె ధించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెలపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఐ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గస్థాయి సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి అధ్యక్షతన జరగిన కార్యక్రమనికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కల పల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మళ్ళీ ఇప్పుడు ఎన్నికల్లో ప్రజలను మాయ మాటలతో మోసం చేయాలని చూస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అయన కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజలైన అంబానీ, ఆధానీ లకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నాయని అయన మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్ముతో కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల రూపాయల సొమ్మును గంగపాలు చేసి ప్రజలపై ఆర్థిక భారం మోపారని మండి పడ్డారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ 1 పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ, మరోవైపు ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ముఖ్య నేతలు అమ్ముకుంటున్నారని అయన ధ్వజమెత్తారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు పథకాలు అబాసు పాలయ్యాయాని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని కవిత లిక్కర్ స్కామ్ ద్వారా ప్రజలకు తెలిసిపోయిందని అన్నారు. డిసెంబర్ 30 న జరిగే ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు ఓడించాలని ఆయన పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజిరెడ్డి,ఆది సాయన్న, పాతూరి సుగుణమ్మ,వివిధ మండలాల కార్యద ర్శులు సదానందం, జుహారి రమేష్, పైసా రాములు, తోట రమేష్, శంకర య్య, బట్టు మల్లయ్య, మద్దెల ఎల్లయ్య, మునిగల బిక్షపతి పాల్గొన్నారు.

# కొండా సురేఖ గెలుపు ఖాయం



**వరంగల్, నవంబర్ 19, మనం న్యూస్ :** 21 డివిజన్లో ఇంటింటా ప్రచారం పదవరోజు ఇంటింటా ప్రచారంలో ఆరు గ్యారెంటీ కార్డుల గూర్చి ప్రజలకు వివరించడం జరిగింది ఈ ప్రచారంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది తూర్పులో కొండా సురేఖ గెలుపు ఖాయం, తూర్పులో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుంది ప్రతి ఏ ఇంటి తలుపులు తట్టిన కాంగ్రెస్ కు జై అంటున్నారు మా మద్దతు సురేఖ కి అంటున్నారు ఈ ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేడు నరసయ్య, కుసుమ ఉమేష్, బోట్ల సదానందం, డివిజన్ అధ్యక్షులు కొమ్ముల సందీప్ కుమార్, రెడ్డి మల్ల స్వామి, ఎండి అఫ్జల్ కోమాకుల కుమారస్వామి పూర్ణిందర్ రెడ్డి, శ్రీనివాస్, కొమ్ముల ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ మహిళా సీనియర్ నాయకురాలు కుసుమ నాగలక్ష్మి ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి సురేఖ మేడమ్ చేతి గుర్తుకు ఓటేయాలని అడిగినారు ఈ ప్రచారంలో మహిళా నాయకురాలు మాధవి మంజుల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.